క్లుప్తంగా

వాహనాల తనిఖీ

మద్దిరాల : ఆధారాలు లేకుండా డబ్బులు, బంగారం, వెండి, మద్యం తరలించినట్లయితే ఎలక్షన్ కోడ్ దృష్ట్యా చర్యలు తప్పవని ఎస్‌ఐ రవీందర్ అన్నారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రం గుండా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలి

అర్వపల్లి : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి రాజకీయపార్టీలు, ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ బి.అంజిరెడ్డి కోరారు. సోమవారం అర్వపల్లిలో హైవేపై కేంద్ర బలగాలతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వాహనాల్లో డబ్బు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సివిల్, సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న సర్వోత్తమ్ రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన యువ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌ల చిరకాల కోరిక అయిన బీసీ-ఏకు కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి గంగారబోయిన శీను, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృపాకర్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం కృష్ణ, జోర్క లింగయ్య, జంగ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి

అర్వపల్లి : సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నాగారం సీఐ శివశంకర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం తిమ్మాపురంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి, నాగారం ఎస్‌ఐలు బి.అంజిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సుదర్శన సహిత లక్ష్మీనర్సింహస్వామి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మనోహర శర్మ, శ్రీమాన్ శ్రీకార చార్యులు, శ్రీరామాచార్యులు, శ్రీమాన్ క్రిష్ణామాచార్యులు, ఆలయ కమిటీ సభ్యుడు చకిలం కృష్ణకుమార్, బందకవి కృష్ణ మోహన్, మధుసూదనరావు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే క్షేత్రానికి పోటెత్తారు. క్షేత్రం ఎదుట ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. అలాగే క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు.

పోలీసుల కళాజాతా

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు, వెలిదండ గ్రామాల్లో ఎన్నికల నియమావళిపై సోమవారం పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు క్షణికావేశంతో గొడవలు పెట్టుకోవద్దని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల సమక్షంలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు



తిరుమలగిరి : అనంతారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్

తుంగతుర్తి : రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలోని తన నివాసంలో తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు, గానుగుబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కట్ల వెంకట్రాములు, ముత్తయ్య, మహేష్, మురళి, స్వామి, లక్ష్మయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములు, నల్లు రామచంద్రారెడ్డి, సోమయ్య, దుర్గయ్య, సూర్యప్రకాశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కోడూరులో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం జరిపారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, సర్పంచ్‌లు బైరబోయిన సునీతారామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కుంభం ఉషారాణినాగరాజు, జ్యోతిరాణి, వెంకటమ్మ, కనుకు శ్రీనివాస్, పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్, దుబ్బాక యల్లంరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

తిరుమలగిరి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే అధికారంలోకి తీసుకొస్తాయని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనసూయరాములు, కొంపెల్లి శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

మద్దిరాల : గాదరి కిషోర్‌ను మూడోసారి గెలిపించాలని కోరుతూ పోలుమల్ల గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆకుల ఉప్పలయ్య, పాలబిందెల శ్రీనివాస్, పాతూరి లింగారెడ్డి, ఎంపీటీసీ ఏలేటి ఉమా మల్లారెడ్డి, రేసు వెంకన్న, నల్ల మధు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం నాగారం, లక్ష్మాపురం, ఈటూరు, ఫణిగిరి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, కడియం పరమేశ్వర్, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, ఎల్క సైదులు, కన్నెబోయిన మల్లేష్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : కుంచమర్తిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్



మద్దిరాల : పోలుమల్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కూరం మణి, బీఆర్‌ఎస్ నాయకులు

కేసీఆర్ పాలనలో ఆలయాలకు పూర్వవైభవం

- మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి దంపతులు

సూర్యాపేట : సీఎం కేసీఆర్ పాలనలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యాపేటలోని పాత శివాలయంలో జగదీష్‌రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన తర్వాత నీలకంఠుడుకి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు ఆలయాల ను పట్టించుకోలేదని, కేవలం దాతల సాయంతోనే నడిచేవన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. పాత శివాలయం అత్యంత ప్రాముఖ్యమైనదని.. ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం ఎంతో పవిత్రమని తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ఆలయంలో వేలాది కార్తీక దీపాలను వెలిగించారు.

నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలి



పట్టణంలోని 33వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మంత్రి సతీమణి సునీత



చివ్వెంలలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సూర్యాపేట : ప్రజలు అభివృద్ధికి అండగా ఉండాలని మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. సోమవారం పట్టణంలోని 3వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

బీఆర్‌ఎస్ పార్టీకి తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎమ్మార్పీఎస్) సంపూర్ణ మద్దతు తెలుపుతోందని జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు అన్నారు. సోమవారం ఖాసీంపేటలో నిర్వహించిన తెలంగాణ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి గుంటకడ్ల జగదీష్ రెడ్డి గెలుపు కోసం తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు ఎడవల్లి రాము, ప్రధాన కార్యదర్శి మామిడాల ఈదయ్య, వడ్డెపల్లి శ్యాం, సిరపంగి పరమేష్, యాదాసు చిట్టిబాబు, అనిల్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అనుములపురి రవిబాబు అన్నారు. సోమవారం అనంతారంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా సైదులు, తుమ్మకొమ్మ విజయ్, గర్నె శేఖర్, సైదులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించి మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మోసపూరిత హామీలను నమ్మొద్దు



సూర్యాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కసారి ప్రజలు గుర్తు చేసుకోవాలని, ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అవినీతి పాలకుల చేతిలో ఎలా మోసపోతున్నామో నియోజకవర్గ ప్రజలు గ్రహించాలన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి సొంత మేనమామకి ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ఇచ్చి మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు అమ్ముకున్నారని తెలిపారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బీఆర్‌ఎస్ నాయకులకు, కౌన్సిలర్లు చెప్పిన వారికే ఇచ్చారని అన్నారు. గృహలక్ష్మి ఇళ్లు, బీసీ బంధు, దళిత బంధు, మైనార్టీ బంధు ఎవరికి ఇచ్చారని, బీఆర్‌ఎస్ నాయకులకు కాదా అని ప్రశ్నించారు. ప్రజలారా మంత్రికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సూర్యాపేట ప్రజలకు నరకం చూపించాడని ఆరోపించారు. ఆయన పాలనలో ప్రజలు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకున్న దాఖలాలు లేవని తెలిపారు. వట్టి జానయ్యయాదవ్ ఎస్సీ, ఎస్టీ, బడుగులకు చెందిన భూములను లాక్కుని మళ్లీ ఎన్నికల్లో పోటీ వచ్చాడని అన్నారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు.

సంకినేని గెలుపు ఖాయం...

సూర్యాపేటలో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు ఖాయమని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు తెలిపారు. సంకినేనికి మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంకినేని గెలుపును ఆకాంక్షించి యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తుందన్నారు. సూర్యాపేట అభివృద్ధి సంకినేనితోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సంకినేని వెంకటేశ్వరరావును గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

ఆత్మకూర్(ఎస్) : సూర్యాపేట అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంతో అభివృద్ధి చేశానని, రోడ్లు, మంచినీటి సమస్య లేకుండా చేశానని తెలిపారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సూర్యాపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, జిల్లా కేంద్రానికి రైల్వే లైన్ తీసుకురావడంతో పాటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని ఒప్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, మన్మథ రెడ్డి, సంద్యాల సైదులు, పందిరి మాధవరెడ్డి పాల్గొన్నారు.



పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువత



ఆత్మకూరులో మాట్లాడుతున్న సంకినేని

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి, తుంగతుర్తి గ్రామాలకు చెందిన చిటుపాక సంధ్యారాణి, గుజ్జ నవ్యలు డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం



తుంగతుర్తి : గానుగుబండలో ప్రచారం నిర్వహిస్తున్న మందుల సామేలు



అర్వపల్లి : బొల్లంపల్లిలో..

తుంగతుర్తి : రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి, గానుగుబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 9ఏళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. గానుగుబండలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం గ్రామంలోని దేవాలయంలో సామేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రుద్ర రామచంద్రయ్య, కోదండరాం, అంజయ్య, అజయ్, రాంబాబు, రాజు, అబ్దుల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క చాన్స్ ఇవ్వండి

అర్వపల్లి : తనకు ఒక్క చాన్స్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు కోరారు. సోమవారం రాత్రి బొల్లంపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. స్థానికుడిని, పేద కుటుంబానికి చెందిన వాడినైనందున ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. తాను గెలిస్తే బొల్లంపల్లికి బీటీరోడ్డు నిర్మించి తీరుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, కేసగాని మహేశ్వర్, ఉపసర్పంచ్ కేసాని రామనర్సయ్య, సంద్ర అంతయ్య, పాల్వాయి చిరంజీవి, అంకిరెడ్డి రాజారాములు, పోతరాజు శ్రీను, సురేందర్, వెంకన్న, సంద్ర రవీందర్, రాహుల్, వంగాల పుష్పలత, వెంకన్న, మురళి, వెంకటేష్ పాల్గొన్నారు.

అర్వపల్లికి చేరిన పాదయాత్ర

అర్వపల్లి : మందుల సామేలుకు మద్దతుగా ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామం నుంచి అర్వపల్లిలోని యోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయం వరకు చేపట్టిన పాదయాత్ర ముగిసింది. ఆదివారం రాత్రి అర్వపల్లి ఆలయానికి చేరుకోగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం వారికి స్వాగతం పలికారు. సామేలు విజయం సాధించాలని పూజలు చేశారు. కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు మందుల అశోక్, రొడ్డ నాగరాజు, ప్రశాంత్, సతీష్, నరేష్, ప్రవీన్, పవన్, జైవీర్, దశరథ, వెంకన్న, నరేష్, సురేష్, జాని, కుశలవ్, సంపత్, మధు, నరేందర్, శ్రవణ్, స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



గుమ్మడవెల్లిలో కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న చెవిటి వెంకన్నయాదవ్

మద్దిరాల : కుక్కడం గ్రామానికి చెందిన వల్లపు కొమరయ్య, వల్లపు శ్రీకాంత్, వల్లపు బాలమల్లు తదితరులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, రేట్నేని శ్రీనివాస్, మండల యూత్ నాయకుడు మద్దెల నరేష్‌గౌడ్, ముక్కాల వీరస్వామి, మామిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

నడిగూడెం : గీతకార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కల్లు గీత కార్మికుల సంక్షేమ నిధికి రాష్ట్ర బడ్జెట్‌లో ఐదు వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, కల్లు దుకాణాలు ఉన్న ప్రతి గ్రామానికి తాటి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని అన్నారు. సేఫ్టీ మోకులు అందజేయాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు.

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



సింగారెడ్డిపాలెంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం సింగారెడ్డిపాలెం, అనంతారం, పొట్లపహాడ్, మాచారం, దూపహాడ్, లింగాలతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కేసీఆర్ చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. నియోజకవర్గంలోని ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్‌కు ఓటేసి 50వేల మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటక ఎమ్మెల్యే కోణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, ఎంపీటీసీ కొండేటి పవన్, సంధ్యారెడ్డి, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి, భూక్య పద్మ, మాజీ జెడ్పీటీసీ కోటేశ్వర్‌రావు, రామినేని పుష్పావతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్యను గెలిపించాలి

నాగారం : తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రామచంద్రయ్య సతీమణి సరస్వతి కోరారు. సోమవారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. బీజేపీని గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, మేడబోయిన పద్మ, గణేష్, గట్టయ్య, శ్యాం, అర్జున్, లక్ష్మీనారాయణ, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు, కౌన్సిలర్ హన్మంతు యాదవ్ తెలిపారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతి రహిత పాలన అందాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండా సోమయ్య, సుభాష్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, వెంకన్న, యాదగిరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నాగారం : డి.కొత్తపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కడియం రామచంద్రయ్య సతీమణి సరస్వతి



తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు

సామేల్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నూతనకల్ : మాట్లాడుతున్న కర్నాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి, తదితరులు

నూతనకల్ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కర్నాటక ఎమ్మెల్సీ నారాయణ స్వామి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బాలలక్ష్మి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమలప్రగఢ అనురాధ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సామేల్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్ పాల్గొన్నారు.

నాగారం : సామేల్‌ను గెలిపించాలని మాదిగ నవ నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి నగేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మిత్రపక్షాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బయ్యం వెంకన్న, వేముల రాంమూర్తి పాల్గొన్నారు.

మద్దిరాల : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరుతూ గోరెంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కంఠం, ఉపేందర్, నరేష్, కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.